మెట్లబావి పునరుద్ధరణకు ప్రతిపాదనలు సిద్ధం చేయండి

కలెక్టర్ సత్య శారదాదేవి

మెట్లబావిని పరిశీలిస్తున్న కలెక్టర్ సత్య శారదాదేవి

కరీమాబాద్, జూన్ 19: మెట్లబావి పునరుద్ధరణకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ డాక్టర్ సత్య శారదాదేవి కోరారు. బుధవారం ఆమె పలు శాఖల అధికారులతో కలిసి శివనగర్‌లోని మెట్లబావిని సందర్శించారు. కలెక్టర్ మాట్లాడుతూ చారిత్రక నేపథ్యం గల మెట్లబావిని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. జిల్లా పర్యాటక శాఖ అధికారి శివాజీ, రాష్ట్ర పురావస్తు శాఖ అధికారులు మల్లు నాయక్, మల్లేశం, బల్దియా ఈఈ శ్రీనివాస్, డీఈఓ వాసంతి పాల్గొన్నారు.

పాఠశాల పనులు పూర్తి చేయాలి

పాఠశాల అభివృద్ధి పనులు త్వరగా చేపట్టాలని కలెక్టర్ డాక్టర్ సత్య శారదాదేవి అన్నారు. శివనగర్‌లోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న పనులను పరిశీలించారు. నాణ్యతా ప్రమాణాలతో నిర్ణీత సమయంలో పనులు పూర్తి చేయాలన్నారు. విద్యార్థులకు అందజేసిన దుస్తులు, పుస్తకాలను పరిశీలించారు. ఆర్డీవో కృష్ణవేణి, డీఈఓ వాసంతి పాల్గొన్నారు.

పారిశుధ్యంలో ఆధునిక పద్ధతులు

- మాల్దీవ్స్ బృందానికి పవర్‌పాయింట్ ప్రజంటేషన్
- ప్రతినిధులను సన్మానించిన మేయర్, కమిషనర్

సమావేశంలో మేయర్ గుండు సుధారాణి

వరంగల్, జూన్ 19: పారిశుధ్యంలో కొత్త పద్ధతులు అవలంబిస్తున్నామని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. బుధవారం కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ కార్యాలయంలో మాల్దీవ్స్ కౌన్సిల్ సభ్యుల బృందంతో మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ అశ్విని తానాజీ వాకడే సమావేశమయ్యారు. నగరాభివృద్ధికి చేస్తు న్న కృషి, స్మార్ట్‌సిటీ పథకంలో చేపట్టిన అభివృద్ధి పనులు, స్వయంసహాయక సంఘాలకు అందిస్తున్న ఆర్థిక తోడ్పాటుపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా బృంద సభ్యులకు వివరించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ పన్నుల వసూళ్లు, పట్టణ ప్రణాళికా విభాగం ద్వారా బల్దియా ఆర్థిక వనరులు సమకూర్చుకుంటుందని అన్నారు. నగరంలో పచ్చదనం కోసం పార్కులు, రోడ్డు వెంబడి మొక్కలు నాటుతున్నామని అన్నారు. ఏటా బడ్జెట్‌లో 10 శాతం గ్రీన్ బడ్జెట్‌కు కేటాయిస్తామని, స్మార్ట్‌సిగా పథకంలో అనేక అభివృద్ధి పనులను చేపట్టామని ఆమె వివరించారు. రాష్ట్రంలోనే రెండో పెద్ద నగరంగా వరంగల్ ఉందని, అన్ని వ్యవస్థలను ఓకే చోట నుంచి కంట్రోల్ చేయడానికి కార్పొరేషన్‌లో ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మాల్దీవ్స్ కౌన్సిల్ సభ్యులను మేయర్, కమిషనర్ సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు.

క్షేత్రస్థాయి పర్యటన

నగరంలో అభివృద్ధి పనులతో పాటు పారిశుధ్య వ్యవస్థలో అవలంబిస్తున్న కొత్త పద్ధతులపై అధ్యయనం చేసేందుకు నగరానికి విచ్చేసిన మాల్దీవ్స్ కౌన్సిల్ బృందం క్షేత్రస్థాయిలో పర్యటించింది. రాంపూర్‌లోని డంపింగ్ యార్డ్‌ను సందర్శించిన కౌన్సిల్ బృందం అక్కడ చెత్త శుద్ధీకరణకు అమలు చేస్తున్న బయో మైనింగ్ పద్ధతులను పరిశీలించారు. ప్రగతినగర్‌లోని మురుగునీటి శుద్ధీకరణ చేసే ప్లాంట్‌ను పరిశీలించారు. మాల్దీవ్స్ దేశంలో కొత్త పద్ధతులను అవలంబించేందు కు సహకారం అందించాలని కోరారు. అదనపు కమిషనర్ అనీసుర్ రషీద్, ఎస్ఈలు కృష్ణారావు, ప్రవీణ్‌చంద్ర, పీఆర్‌వో ఆయూబ్ అలీ, సీఎంహెచ్‌వో డాక్టర్ రాజేశ్, హెచ్‌వో రమేశ్, డిప్యూటీ కమిషనర్లు కృష్ణారెడ్డి, రవీందర్, డీసీపీ ప్రకాశ్‌రెడ్డి, ఈఈలు రాజయ్య, సంజయ్‌కుమార్, స్మార్ట్ సిటీ ప్రతినిధి ఆనంద్ వోలేటి పాల్గొన్నారు.

రైల్వే సమస్యలను ఐక్యంగా పరిష్కంచుకోవాలి

వెంకటనారాయణను సన్మానిస్తున్న ఆర్యవైశ్యసంఘం, బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ నాయకులు

నెక్కొండ, జూన్ 19: స్థానిక రైల్వేస్టేషన్‌లో శాతవాహన, నవ జీవన్, చార్మినార్, షిర్డీ ఎక్స్‌ప్రెస్ రైళ్ల హాల్టింగ్, రైల్వే స్టేషన్‌లో వసతులను సాధించుకునేందుకు అందరూ ఒక్కటయ్యారు. నెక్కొండ పట్టణ రైల్వే అవేర్‌నెస్ ఫోరమ్ కన్వీనర్ గోరంట్ల వెంకటనారాయణ అధ్యక్షతన సమావేశంలో బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ, ఆర్యవైశ్య సంఘం నాయకులు బుధవారం సమావేశమై ఐక్యంగా సమస్యలను పరిష్కరించుకోవాలని నిర్ణయించారు. ఇంటర్‌సిటీ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ నెక్కొండలో పర్మనెంట్ హాల్టింగ్ కోసం కృషిచేయడంతో పాటు అందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చిన రైల్వే అవేర్‌నెస్ ఫోరమ్ కన్వీనర్ గోరంట్ల వెంకటనారాయణను ఘనంగా సన్మానించారు. ఆయన మాట్లాడారు. రాజకీయాలకు అతీతంగా ఒక్కటై పలు రైళ్లకు హాల్టింగ్ ఇప్పించుకోవాలని, రైల్వేస్టేషన్‌లో పలు వసతులను సమకూర్చుకోవాలని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. టీసీసీ సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, నెక్కొండ సొసైటీ చైర్మన్ మారం రాము, మాజీ ఎంపీపీ గటిక అజయ్‌కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీశ్‌రెడ్డి, న్యాయవాది కొమ్ము రమేశ్‌యాదవ్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి తాటిపెల్లి శివకుమార్, సొసైటీ మాజీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, బీజేపీ పట్టణ అధ్యక్షుడు సొంటిరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి, అంబాల రాంగోపాల్‌గౌడ్, పట్టణ ఆర్యవైశ్య సంఘం, వాసవీ కల్యాణ మండప బాధ్యులు దొడ్డ విజయ్, తాళ్లూరి నర్సింహస్వామి, దుబ్బ నాగరాజు, కర్ణాటి వెంకటేశ్వర్లు, తిరుపతిరెడ్డి, మెట్టు నర్సింహారెడ్డి, సారంగపాణి, గణేశ్ పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

వర్ధన్నపేట మండల సమాఖ్య ప్రతినిధులను సత్కరిస్తున్న డీఆర్‌డీవో కౌసల్యాదేవి

వర్ధన్నపేట, జూన్ 19: మహిళా సంఘాల సభ్యులు అన్ని రంగాల్లో రాణించాలని వరంగల్ డీఆర్‌డీవో కౌసల్యాదేవి సూచించారు. మండల కేంద్రంలోని మండల సమాఖ్య భవనంలో బుధవారం జరిగిన సమాఖ్య సమావేశంలో ఆమె మాట్లాడారు. సర్కారు బడుల్లోని విద్యార్థులకు దుస్తులు కుట్టి ఇచ్చే బాధ్యతను ప్రభుత్వం ఇవ్వగా మహిళా సంఘాలు సకాలంలో పూర్తి చేయడం అభినందనీయమని అన్నారు. మహిళా సంఘాలు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మహిళలు సమర్థంగా నిర్వహించారని కొనియాడారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల బాధ్యతలను కూడా మహిళా సంఘాల ప్రతినిధులకే ఇవ్వడంతో బాధ్యులు ఎంతో బాధ్యతగా పనిచేసినట్లు తెలిపారు. వర్ధన్నపేట మండలం ల్యాబర్తి గ్రామ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సునీత ప్రత్యేక చొరవ తీసుకొని నిర్మాణ పనులను జిల్లాలోనే మొదట పూర్తి చేయించినట్లు చెప్పారు. తన పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. మండల సమాఖ్య బాధ్యులను ఆమె ఘనంగా సత్కరించారు. అడిషనల్ డీఆర్‌డీవో రేణుకాదేవి, డీపీఎంలు దయాకర్, భవాని, అనిత, ఏపీఎంలు ధర్మేందర్, సుధాకర్, శ్రీనివాస్, సీసీలు కొమురయ్య, మంజుల, సురేశ్ పాల్గొన్నారు.

బదిలీ కోసం దరఖాస్తుల ఆహ్వానం

గిర్మాజీపేట, జూన్ 19: జిల్లాలో ఈనెల 1వ తేదీ వరకు ఎనిమిదేళ్లు, ప్రస్తుత పనిచేసే చోట రెండేళ్లు పూర్తిచేసుకున్న ఎస్జీటీ, సమాన కేటగిరీల ఉపాధ్యాయులు ఎవరైనా ఇప్పటివరకు బదిలీ కోసం దరఖాస్తు చేసుకోకుంటే వారి నుంచి గురువారం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డీఈవో డీ వాసంతి ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో దరఖాస్తు చేసుకున్న ఉపాధ్యాయులు మళ్లీ చేసుకోవాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు.

ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలి

చెన్నారావుపేట, జూన్ 19: మండలంలోని అమినాబాద్‌లోని మోడల్ స్కూల్‌లో 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్ల కోసం ఆసక్తిగల విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ ప్రసన్న లక్ష్మి తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఎంఈసీ గ్రూప్‌లలో సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 22వ తేదీలోగా పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

రైలుకింద పడి ఆత్మహత్య

సుల్తాన్‌ఖాన్ (ఫైల్)

గీసుగొండ, జూన్ 19: రైలుకింద పడి వృద్ధుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్ గరీబ్‌నగర్ కాలనీలో బుధవారం జరిగింది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మహ్మద్ సుల్తాన్‌ఖాన్(60) కొద్ది రోజుల క్రితం భార్య మృతిచెందగా కొడుకులతో ఉంటున్నాడు. ఈ క్రమంలో మద్యానికి బానిసయ్యాడు. తాగిన మైకంలో లేబర్ కాలనీ వద్ద తమిళనాడు ఎక్స్‌ప్రెస్ రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి కుమారుడు అక్రమ్‌ఖాన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు రైల్వే పోలీసులు తెలిపారు.

అధికారులు సమన్వయంతో పనిచేయాలి

గిర్మాజీపేట, జూన్ 19: జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని అధికారులందరూ సమన్వయంతో విజయవంతం చేయాలని డీఎంహెచ్‌వో కాజీపేట వెంకటరమణ పిలుపునిచ్చారు. బుధవారం ఆయన మాట్లాడుతూ మండల, గ్రామ స్థాయిల్లో సమన్వయ కమిటీల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడం, సిబ్బందికి శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఎవరికైనా ఏదైనా సమస్య ఎదురైతే సిబ్బంది వెంటనే తగిన చికిత్స అందించాలని, సిబ్బంది పేర్లు వారి సెల్‌నంబర్లు ఆయా అడ్మినిస్ట్రేటివ్ కేంద్రాల్లో ఉంచాలని సూచించారు. ఎన్‌డీడీ కార్యక్రమంలో అల్బెండజోల్ మాత్రలను వేసుకోవడానికి, జిల్లాలో 1,90,718 మందిని గుర్తించామని తెలిపారు. ఏడాది వయసు నుంచి మొదలుకొని 19 ఏండ్లు ఉన్నవారికి అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు, జూనియర్ కళాశాలలో సిబ్బంది అల్బెండజోల్‌మాత్రల పంపిణీ చేస్తారన్నారు. ఏడాది నుంచి రెండేండ్ల వయసున్న పిల్లలకు సగం మాత్రను నీటిలో కలిపి, రెండేళ్ల నుంచి 19 ఏళ్ల పిల్లలకు పూర్తి మాత్ర అందించాలని తెలిపారు.

బోధనలో మెళకువలు పాటించాలి

వర్ధన్నపేట: అంగన్‌వాడీలకు సూచనలు చేస్తున్న ఆర్జేడీ ఝాన్సీ

వర్ధన్నపేట, జూన్ 19: అంగన్‌వాడీ కేంద్రాల్లో అమలు చేస్తున్న పూర్వప్రాథమిక విద్యా బోధనలో అంగన్‌వాడీలు మెళకువలను పాటించాలని వరంగల్ ఆర్జేడీ ఝాన్సీ సూచించారు. మండల కేంద్రంలోని ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో అంగన్‌వాడీ టీచర్లకు మూడు రోజుల ప్రత్యేక శిక్షణను ప్రారంభించిన ఆమె అంగన్‌వాడీలకు పలు సూచనలు చేశారు. అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణలో అంగన్‌వాడీలు నిర్లక్ష్యం వహించొద్దని సూచించారు. ప్రధానంగా పూర్వ ప్రాథమిక విద్య, పౌష్టికాహారంతోపాటు కేంద్రాల్లో కొనసాగిస్తున్న కార్యక్రమాలను తల్లులకు వివరించి చిన్నారుల హాజరు శాతాన్ని పెంచాలని సూచించారు. సీడీపీవో దొబేరా, శిక్షకులు లలితా, ఛాయాదేవి, రమ, 35 మంది అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

ప్రీ ప్రైమరీ స్కూళ్లుగా తీర్చిదిద్దాలి

నర్సంపేట: అంగన్‌వాడీ కేంద్రాలను ప్రీ ప్రైమరీ స్కూళ్లుగా తీర్చిదిద్దాలని నర్సంపేట ప్రాజెక్టు సీడీపీఓ విద్య అన్నారు. బుధవారం నర్సంపేట అంగన్‌వాడీ ప్రాజెక్టు పరిధి అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో అంగన్‌వాడీ టీచర్లను తొమ్మిది బ్యాచ్‌లుగా చేసి మూడు రోజుల పాటు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ప్రీ స్కూల్ పిల్లలకు యూనిఫాం కూడా అందిస్తున్నట్లు చెప్పారు. శిక్షణ పొందిన టీచర్లతో ప్రీ స్కూల్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో మూడు నుంచి ఐదేళ్ల వయసు గల పిల్లలను చేర్పించాలని కోరారు. సూపర్‌వైజర్లు పి.ఝాన్సీ, కె.మంజుల శిక్షణ ఇచ్చారు. సూపర్‌వైజర్లు జయరాణి, మాధవి, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

నట్టల నివారణ మాత్రలు వేయించాలి

చెన్నారావుపేట: ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలతో పాటు అంగన్‌వాడీ సెంటర్లలోని పిల్లలకు తప్పనిసరిగా నట్టల నివారణ మాత్రలు వేయించాలని మండల వైద్యాధికారిని డాక్టర్ సరోజ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సీహెచ్‌ఓ వెంకటేశ్వరరావు, సూపర్‌వైజర్ రామెల్, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

‘భగీరథ’ సర్వేలో వేగం పెంచాలి

వరంగల్ గత కలెక్టర్ ప్రావీణ్యను సత్కరిస్తున్న కలెక్టర్ సత్య శారదా దేవి, సిబ్బంది

కరీమాబాద్, జూన్ 19: మిషన్ భగీరథ నల్లా కనెక్షన్లపై ఇంటింటి సర్వేలో వేగం పెంచాలని కలెక్టర్ డాక్టర్ సత్య శారదాదేవి అన్నారు. బుధవారం వరంగల్ కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ మందిరంలో మిషన్ భగీరథ నల్లా కనెక్షన్ల సర్వేపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మిషన్ భగీరథ నల్లాల సర్వే మండలాల వారీగా ప్రణాళికబద్ధంగా చేయాలన్నారు. రోజూ 25 నుంచి 50 అప్లికేషన్లు పూర్తి చేయాలన్నారు.

ఆత్మీయ వీడ్కోలు సమావేశం

వరంగల్ జిల్లా కలెక్టర్‌గా పనిచేసి ఇటీవల హనుమకొండ కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన ప్రావీణ్యను కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి, పలు శాఖల అధికారులు కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆత్మీయ సత్కారం చేశారు. అధికారుల సమన్వయంతో సమర్థంగా విధులు నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పలు శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఏటీఎం కార్డు చోరీ.. రూ.75వేలు మాయం

కాశీబుగ్గ, జూన్ 19: సాయం చేసినట్లు నటించిన ఓ వ్యక్తి ఏటీఎం కార్డు చోరీ చేసి రూ.75వేలు డ్రా చేసుకున్న ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. మట్టెవాడ సీఐ తుమ్మ గోపి తెలిపిన వివరాల ప్రకారం.. నగరంలోని మండిబజార్‌కు చెందిన ఎండీ అయద్ మహ్మద్ ఈనెల 6న వరంగల్ ఎంజీఎం దవాఖాన ఎదురుగా ఉన్న ఏటీఎం సెంటర్‌లోని డిపాజిట్ మేషిన్‌లో రూ.98వేలు డిపాజిట్ చేసే క్రమంలో కొన్ని డబ్బులు రిటన్ వచ్చాయి. ఈ క్రమంలో గుర్తుతెలియని వ్యక్తి సాయం చేస్తున్నట్లు నటించి ఏటీఎం కార్డును మార్చి వేరే ఏటీఎం కార్డు ఇచ్చాడు. బాధితుడు ఇంటికి వెళ్లాక గంట సేపటికి సెల్‌కు రూ.75వేలు డబ్బులు కట్ అయినట్లు మెసేజ్‌లు వచ్చాయి. వెంటనే ఏటీఎం సెంటర్‌కు వెళ్లి కార్డు పెట్టి చెక్ చేయగా పనిచేయలేదు. దీంతో బుధవారం మట్టెవాడ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

గాలివానకు దెబ్బ తిన్న ఇల్లు

చెన్నారావుపేట, జూన్ 19: గాలి వానతో మండలంలోని కల్‌నాయక్ తండాలో మంగళవారం ఇల్లు కూలింది. స్థానికులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. తండాలో తరోనికి చెందిన రేకుల ఇల్లు పైకప్పు రేకులు కూలిపోయాయి. రూ.1.50లక్షల నష్టం వాటిల్లినట్లు తెలిపారు. తమను ప్రభుత్వం ఆదుకోవాలని బాధితులు కోరారు.

మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

చెన్నారావుపేట, జూన్ 19: మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఏఎస్సై లక్ష్మణమూర్తి అన్నారు. బుధవారం స్థానిక సిద్ధార్థ గురుకుల విద్యాలయంలో మాదక ద్రవ్యాలు, వాటితో కలిగే నష్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వాడకంతో సంఘ విద్రోహ శక్తులుగా మారుతారని తెలిపారు. విద్యార్థుల ప్రవర్తనను తల్లిదండ్రులు గమనించాలని చెప్పారు.

మృతుడి కుటుంబానికి ఎర్రబెల్లి పరామర్శ

బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎర్రబెల్లి

రాయపర్తి, జూన్ 19: మండలంలోని మైలారం గ్రామానికి చెందిన రంగు సాయిలు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా బాధిత కుటుంబాన్ని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మంగళవారం పరామర్శించారు. జడ్పీటీసీ రంగు కుమార్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల నాయకులు గుగులోత్ జాజునాయక్, పరుపాటి రవీందర్‌రెడ్డి, బాష బోయిన సుధాకర్, ఎల్లస్వామి పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో మేకపోతు మృతి

రాయపర్తి, జూన్ 19: మండలంలోని బురహాన్‌పల్లి శివారులో విద్యుదాఘాతానికి గురై మేకపోతు మృత్యవాత పడింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. జయరాంతండా(కె)కు చెందిన లావుడ్య మంగ్యానాయక్ తన మేకల మందను మేత కోసం బురహాన్‌పల్లి వైపు తోలుకెళ్తున్నాడు. రోడ్డు పక్కనున్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ స్తంభాలకు తాకిన ఒక మేకపోతు విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతిచెందింది. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ప్రభుత్వ బడుల్లో అన్ని వసతులు

పుస్తకాలు అందజేస్తున్న కార్పొరేటర్ పద్మ

కరీమాబాద్, జూన్ 19: ప్రభుత్వ బడుల్లో అన్ని వసతులు కల్పిస్తున్నట్లు 32వ డివిజన్ కార్పొరేటర్ పల్లం పద్మ తెలిపారు. బుధవారం ఎస్ఆర్ఆర్ తోటలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం సరఫరా చేసిన ఉచిత యూనిఫామ్స్‌ను విద్యార్థులకు అందజేశారు. ఆమె మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించాలని సూచించారు. మాజీ కార్పొరేటర్ పల్లం రవి, నాయకులు పరదేశి రాజేశ్ పాల్గొన్నారు.

మానవ సేవయే సర్వప్రాణి సేవ

నర్సంపేట, జూన్ 19: మానవ సేవయే సర్వప్రాణి సేవ అని వికాస తరంగిణి సంస్థ అధ్యక్షుడు ఎంవీ కృష్ణారావు అన్నారు. బుధ వారం నర్సంపేటలో వికాస తరంగణి సంస్థ సమావేశం అంగడి రోడ్డులో లంక నిర్మల గృహంలో జరిగింది. ఆయన మాట్లాడుతూ వలంటీర్లు కార్యార్థి సేవలకు వెళ్లాలని సూచించారు. ఈనెల 21న వరంగల్ సీకేఎం కళాశాలలో ఉదయం 7గంటల నుంచి 9 గంటల వరకు నిర్వహించే అంతర్జాతీయ యోగా డేలో భక్తులు, వలంటీర్లు పాల్గొనాలని పిలుపునిచ్చారు. నర్సంపేట నుంచి సేవ కోసం 30 మంది సభ్యులు వెళ్తున్నారని తెలిపారు. వరంగల్ జిల్లా అధ్యక్షుడు బచ్చు రాధాకృష్ణ, రంగనాథస్వామి పాల్గొన్నారు.

ఘనంగా పెద్దమ్మతల్లి బోనాలు

నర్సంపేట రూరల్, జూన్ 19: మండలంలోని భాంజీపేటలో బుధవారం పెద్దమ్మతల్లి బోనాల పండుగను ముదిరాజ్ కులస్తులు ఘనంగా జరుపుకున్నారు. మహిళలు బోనాలను నెత్తిన పెట్టుకొని ఆలయం వద్దకు చేరుకొని భక్తిశ్రద్ధలతో కొలిచారు. ముదిరాజ్ కుల పెద్దలు రమేశ్, ప్రవీణ్, రాజు, వీరన్న, భీమగాని రాజమౌళి, నర్సింహ, కొమురయ్య, సునిల్ ఉన్నారు.

బాధ్యతలు స్వీకరించిన ఆర్టీసీ ఆర్ఎం

బాధ్యతలు స్వీకరిస్తున్న విజయభాను

హనుమకొండ చౌరస్తా, జూన్ 19: ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్‌గా డీ విజయభాను బుధవారం బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాద్ చార్మినార్ డివిజన్ డిప్యూటీ రీజినల్ మేనేజర్(ఆపరేషన్స్)గా పనిచేస్తున్న ఆయన ఉద్యోగోన్నతిపై వరంగల్ రీజియన్ మేనేజర్‌గా వచ్చారు. 2022 నవంబర్ 18 నుంచి వరంగల్ రీజినల్ మేనేజర్‌గా ఇక్కడ పనిచేసిన జాస్తి శ్రీలత బదిలీపై రంగారెడ్డి రీజినల్ మేనేజర్‌గా వెళ్లారు. ఉద్యోగులు, యూనియన్ నాయకులు పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు.

సఫాయి కర్మచారిలకు కేటాయించాలి

కాశీబుగ్గ, జూన్ 19: వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ పరిధిలోని టాయిలెట్స్ మెయింటెనెన్స్ సఫాయి కర్మచారిలకు కేటాయించాలని మేథర్ సఫాయి కర్మచారి మజ్దూర్ సంఘం (దళిత) అధ్యక్షుడు అర్జున్ చిండాలియా కోరారు. తాము పూర్వం నుంచి సఫాయి పనులు చేస్తూ, పే అండ్ యూజ్ టాయిలెట్స్ నిర్వహిస్తూ జీవిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎనుమాముల మార్కెట్ పరిధిలోని టాయిలెట్స్ మెయింటెనెన్స్ తమకే కేటాయించాలని మంత్రి సురేఖ, గత కలెక్టర్‌ను కోరినప్పటికీ మార్కెట్ కమిటీ కార్యదర్శి టెండర్లు పిలిచినట్లు తెలిపారు. టెండర్లను వెంటనే నిలిపేసి సఫాయి కులానికే కేటాయించాలని కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043.
NTW-318953

WANTED

jobs Apply Now!

★ Urgent Requirement for Corporate DSA Office Fresher & Exp. Female Tele-Callers, Quali: 12th & Best Talking Skills. Vacancies-30, Sal+Incentives etc., Job Location: HNK. Cont: 9032744373.
NTW-7701

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

CHANGE OF NAME

I, **HANIF PANTHULU** (New Name) S/o **HASSAN SHAIK** Previously called **SHAIK HANIF PASHA** (Old Name) and R/o H.No. 31-3-2108/2, TNGO's Colony, Phase-II, 100ft Road, Beside Ganapathy Committe Hall, Waddepally, Hanumakonda Dist.-506370, T.S., India Solemnly declare.

డాక్యుమెంట్స్ పోయినవి

★ఎం. వినోద్‌కుమార్ ఇ.నెం. 11-6-13 క్రిస్టియన్స్ కాలనీ, వరంగల్. ఇ.నెం. 6-63/1, గల ఒరిజినల్ డాక్యుమెంట్ నెం. 20889/2006, సర్వేనెం. 378, 380, 384 గ్రా॥ నాగారం, మం॥ కీసర, జి॥ మేడ్చల్ గల డాక్యుమెంట్స్ తేది. 11-6-2024 రోజున ఆటోలో రిజిస్ట్రేషన్ ఆఫీస్‌కి వెళుతుండగా మార్గమధ్యలో ఒరిజినల్ డాక్యుమెంట్స్ పోయినవి. దొరికిన వారు తీసుకొచ్చినచో తగిన పారితోషికం ఇవ్వబడును. సంప్రదించగలరు. సెల్ నెం. 7993284303.
NTW-000

EDUCATION

★రెగ్యులర్ & డిస్టెన్స్ అడ్మిషన్స్: డిగ్రీ, PG, B.Tech., Diploma, D-ఫార్మసీ, B-ఫార్మసీ, D.Ed., B.Ed., B.P.Ed., MBA, MCA, B.Sc (Agri), B.Sc (నర్సింగ్), GNM. *4 నెలల్లో పరీక్షలు. 8866977112, 339.
NT-333727

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556 9182777557
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

బల్దియా ఖజానా ఖాళీ

- కాంట్రాక్టర్ చెక్కు బౌన్స్
- తలకిందులుగా వేసిన రబ్బర్ స్టాంప్ ముద్ర

బౌన్స్ అయిన చెక్కుపై తలకిందులుగా ఉన్న ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ రబ్బర్ స్టాంప్ ముద్ర

వరంగల్, జూన్ 19: బల్దియా ఖజానా ఖాళీ అయ్యింది. కార్పొరేషన్ అకౌంట్